సాక్షి
పశ్చిమగోదావరి

శనివారం । 29 । ఏప్రిల్ । 2023



ఈవీఎం గోదాం పరిశీలన

ఏలూరు(మెట్రో): ఈవీఎం గోదాంను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ శుక్రవారం పరిశీలించారు. ఈవీఎం యంత్రాలు, వీవీప్యాడ్‌లు భద్రపరిచే గోదాంను ఆయన పరిశీలించారు.



చిల్డ్రన్స్ స్పోర్ట్స్ ఫెస్టివల్

దెందులూరు: దెందులూరు బాలసదనంలో శుక్రవారం చిన్నారులకు చిల్డ్రన్స్ స్పోర్ట్స్ ఫెస్టివల్ నిర్వహించారు. ఖోఖో, పటిల్, రన్నింగ్ పోటీలు నిర్వహించారు.

జగన్మాతా.. నమోస్తుతే

కాళ్ల: కాళ్ల మండలం కోమటికుంటలో వేంచేసి ఉన్న దుర్గాదేవి అమ్మవారు శుక్రవారం విశేషాలంకరణలో దర్శనమిచ్చారు. కనకాంబరాల మాలలతో అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.



న్యూస్‌రీల్

ప్రభుత్వ పథకాల్ని అభినందించినందుకు దాడి

గోపన్నపాలెంలో టీడీపీ అనుచరుల దారుణం



గోపన్నపాలెంలో టీడీపీ అనుచరులు పగులకొట్టిన కూల్ డ్రింక్స్ బాటిళ్లు

దెందులూరు: అతని పేరు పసుమర్తి శ్రీను.. టీడీపీ మండల నాయకుడు.. అయినా టీడీపీ కార్యకర్తలే అతని కూల్‌డ్రింక్ షాపుపై అర్ధరాత్రి వేళ దాడి చేశారు. సీసాలు పగలగొట్టారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాడి సంగతి చూస్తాం.. వాడిని చంపేస్తామని బెదిరించారు.. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం గోపన్నపాలెంలో గురువారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. ఈ సంఘటనపై శుక్రవారం మధ్యాహ్నం దెందులూరు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి దెందులూరు ఎస్సై ఐ.వీర్రాజుకు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని బాధితులు శుక్రవారం రాత్రి విలేకరులకు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెలలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి గడప గడపకు కార్యక్రమంలో భాగంగా టీడీపీ మండల నాయకుడు పసుమర్తి శ్రీను ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీను తండ్రి సత్యనారాయణ ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు చాలా బాగున్నాయని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మంచి జరుగుతోందని అభినందించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్న టీడీపీ వర్గీయులు, గ్రామ మాజీ సర్పంచ్ మాగంటి నారాయణ ప్రసాద్ అనుచరులు, బొర్రా చందు, టీడీపీ సానుభూతిపరుడు ముళ్లపూడి సుధాకర్‌లు మద్యం సేవించి గురువారం రాత్రి ఒంటి గంటకు శ్రీను షాపు వద్ద కూల్‌డ్రింక్స్ బాటిళ్లను ధ్వంసం చేశారు. షాపు పక్కన నూడిల్స్ తయారు చేసే రాజును పిలిచి మీ ఓనర్ ఎక్కడ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాడి సంగతి చూస్తాం.. వాడిని చంపేస్తామని బెదిరించారు.

చలివేంద్రం ప్రారంభించిన మంత్రి కారుమూరి



రేలంగిలో చలివేంద్రం ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి

ఇరగవరం: వేసవి తాపానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం రేలంగి వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద కారుమూరి సేవా సమితి అధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతు వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని.. వాహనదారులు, పాదచారుల దాహం తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం, పార్టీ గ్రామ అధ్యక్షుడు పులుపు అనిల్, నాయకులు చేబ్రోలు పెద్దిరాజు, వడ్డే మార్కండేయులు, మైనం పాము తదితరులు పాల్గొన్నారు.

సాయిూష్ అంత్యక్రియలు పూర్తి



సాయిూష్ (ఫైల్)

పాలకొల్లు సెంట్రల్: వారం రోజులు క్రితం అమెరికాలో దుండగుల కాల్పుల్లో మృతి చెందిన వీర సాయిూష్ అంత్యక్రియలు శుక్రవారం పాలకొల్లు పట్టణంలో నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం ఏలూరు చేరుకున్న సాయిూష్ మృతదేహాన్ని రాత్రికి పాలకొల్లు నాగరాజు పేటలో ఉంటున్న అతని చిన్నాన్న ఇంటికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం మృతుడి సోదరుడు వెంకటేష్ వైష్ణవ సంప్రదాయంలో సాయిూష్‌కి అంత్యక్రియలు నిర్వహించారు.

అక్రిడేషన్ కార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

భీమవరం(ప్రకాశం చౌక్): 2023, 2024 సంవత్సరాలకు జిల్లా స్థాయిలో పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పశ్చిమగోదావరి కలెక్టరు పి.ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. అక్రిడేషన్‌కు అప్లయ్ చేయాలనుకునే వారు www.ipr.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు అప్‌లోడ్ చేయాలని తెలిపారు. జర్నలిస్టులు తమ వివరాలతో పాటు యాజమాన్యాల సిఫార్సు లేఖ, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, అవసరమైన డాక్యుమెంట్లు పీడీఎఫ్ ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

కుళ్లిన వ్యర్థాలతో చేపల సాగు

- ఫంగస్ చేపలకు ఆహారంగా కోళ్ల వ్యర్థాలు
- ఏలూరు జిల్లాలో రెండు మండలాల్లో అధికంగా సాగు
- మూడు నెలల వ్యవధిలో 78 కేసులు నమోదు



సీజ్ చేసిన కోళ్ల వ్యర్థాలను పూడ్చిపెడుతున్న పెదపాడు పోలీసులు (ఫైల్)

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ఫంగస్ చేపలకు కుళ్లిన ఆహారాన్ని మేతకు బదులుగా వాడుతూ ప్రజారోగ్యానికి ముప్పు కలిగించేలా వ్యవహరిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వస్తుందనే ఆశతో అడ్డగోలుగా చేపల సాగు చేస్తున్నారు. కుళ్లిన వ్యర్థాలను చేపలకు మేతగా వేసి ఆ చేపలను మార్కెట్‌లో విక్రయించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లా అధికార యంత్రాంగం తనిఖీలు చేసి కేసులు నమోదు చేసి కొందరిని అరెస్టు చేసినా తీరులో మార్పు రావడం లేదు. గత మూడు నెలల వ్యవధిలో ఏలూరు జిల్లాలోని ఆరు మండలాల్లో 85 కేసులు నమోదు చేసి 12 మందిని అరెస్టు చేయడంతో పాటు 9 మంది ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేశారు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 2,50,045 ఎకరాల విస్తీర్ణంలో ఆక్వా సాగు విస్తరించి ఉంది. మాంసం, కుళ్లిన వ్యర్థాలను కూడా జీర్ణం చేసుకునే సామర్థ్యం ఉన్న ఫంగస్ చేపల సాగుపై కొందరు దృష్టి సారిస్తున్నారు. సాధారణంగా చేపల పెంపకానికి డీవోబి, వేరుశెనగ, చెక్క, ఫిల్లెట్‌లు మేతగా ఉపయోగిస్తారు. ఫిల్లెట్‌లతో ఫంగస్ చేపలు అంత త్వరగా బరువు పెరగవు. పైగా ఖర్చు ఎక్కువ. అందుకే వాటి స్థానంలో కోళ్ల వ్యర్థాలు, కుళ్లిన కోడిగుడ్లు చెరువులో వేస్తున్నారు. అవి కూడా చెన్నై, హైదరాబాద్ నుంచి కొనుగోలు చేసి స్థానికంగా చెరువులకు డ్రమ్ములతో ప్రతి రెండురోజులకోసారి మేతగా వేస్తున్నారు. ఏలూరు జిల్లాలో ఏలూరు, దెందులూరు, నిడమర్రు, పెదపాడు, భీమడోలు, ఉంగుటూరు, కైకలూరు, మండవల్లి, కలిదిండి, ముదినేపల్లిలో చెరువులు అధికంగా ఉన్నాయి. అత్యధికంగా కలిదిండి మండలంలో 10,447.88 హెక్టార్లు, ఆ తరువాత మండవల్లిలో 7,649.12 హెక్టార్లల్లో సాగు అధికంగా ఉంది. జిల్లాలో ప్రధానంగా కట్ల, రూప్‌చంద్, శీలావతితో పాటు పలు వెరైటీలు సాగుచేస్తుంటారు. దీంతో పాటు జిల్లాలో ఫంగస్ చేపల సాగు అధికంగా ఉంది. తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం వస్తుండటంతో సాగుదారులు వీటిని సాగుచేస్తున్నారు. వాస్తవానికి రాష్ట్రంలో ఫంగస్ చేపల వినియోగం తక్కువగా ఉండటంతో బిహార్, హౌరా, మేఘాలయ, త్రిపుర ఇతర ఉత్తర భారతదేశ ప్రాంతాలకు ఇక్కడ నుంచి ఎగుమతి చేస్తుంటారు. మాములు చేపల రకాలు ఎకరాకు 2 నుంచి 3 వేలు మాత్రమే వేసి ఏడాదిపాటు పెంచుతారు. ఒక్కొక్క చేప కేజీ బరువు వచ్చాక రూ. 100 నుంచి 110 ధరకు విక్రయిస్తుంటారు. వీటికి మేత కూడా సుమారు లక్ష నుంచి లక్షన్నర ఖర్చు అవుతుంది. అదే ఫంగస్ చేపలైతే ఎకరాకు 25 వేల నుంచి 30 వేల వరకు సాగు చేస్తారు. ఆరు నెలల కాలంలో కేజీ బరువు వస్తుంది. కుళ్లిన కోడిగుడ్లు, కోళ్ళ వ్యర్థాలు, పాడైపోయిన అన్నం కోసం ఎకరాకు రూ. 40 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుంది.

జిల్లాలో 78 కేసులు నమోదు

గతేడాది నుంచి వీటిపై ఎక్కువ ఫిర్యాదులు వస్తుండటంతో నవంబర్‌లో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మండల స్థాయిలో తహసీల్దార్, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, స్థానిక ఎస్‌ఐలతో కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో జనవరి నుంచి ఇప్పటి వరకు 78 కేసులు నమోదు చేసి 12 మందిని అరెస్టు చేశారు. పెదపాడు, ఏలూరు రూరల్, దెందులూరులో కోళ్ళ వ్యర్థాల స్టోరేజీ పాయింట్లను ధ్వంసం చేయడంతో పాటు చెరువుల్లో సాగును కూడా తొలగించారు. ఈ ఘటనలో 8 మంది విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్లను, ఒక ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌ను కూడా సస్పెండ్ చేశారు. అయినా జిల్లాలో ఈ ఘటనలపై తరుచూ కేసులు నమోదవుతున్నాయి. దీంతో జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

వ్యర్థాలు వినియోగిస్తే కఠిన చర్యలు

చేపల చెరువుల్లో కోళ్ళ వ్యర్థాలు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో సాగు అనుమతులు రద్దు చేస్తాం. ఇప్పటికే 78 కేసులు నమోదు చేసి 78 వాహనాలు సీజ్ చేశాం. మా సిబ్బంది క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తోంది.

– ఎ.చంద్రశేఖర్, జిల్లా మత్స్యశాఖాధికారి

కాళ్ల సచివాలయం ఆకస్మిక తనిఖీ



కాళ్ల సచివాలయంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టరు ప్రశాంతి

కాళ్ల: గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు రక్తహీనత తలెత్తకుండా పౌష్టికాహారం అందించి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టరు పి. ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. కాళ్ల- 1 సచివాలయంను కలెక్టరు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ సచివాలయంలో రికార్డులు పరిశీలించి ఎంత మంది పనిచేస్తున్నారు. ఈ రోజు ఎంత మంది హాజరయ్యారని పరిశీలించారు. ఐసీడీయస్, వైద్య, అంగన్‌వాడీ, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఎంత మంది గర్భిణులు, బాలింతలు ఉన్నారు, మెడికల్ చెకప్‌ల విషయాన్ని తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ఎంత మంది చిన్నారులు వస్తున్నారు.. పౌష్టికాహారం వంటి విషయాలు అడిగారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలు తీరును ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని, ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ప్రతి గ్రామంలో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ క్లినిక్‌లు నిర్మించిందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఐసీడీఎస్ అధికారి బి.సుజాతా రాణి, తహసీల్దారు టిపి కృష్ణారావు, ఎంపీడీఓ జి.స్వాతి, వైద్యాధికారి పాల్గొన్నారు.

చంద్రబాబు పిశాచి

- 14 ఏళ్ల పాలనలో ప్రజల్ని పట్టి పీడించారు
- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం రూరల్: 14 ఏళ్ల టీడీపీ పాలనలో ప్రజల్ని, రాష్ట్రాన్ని చంద్రబాబు పట్టి పీడించారని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబును పిశాచిగా అభివర్ణించారు. చంద్రబాబు అనే పిశాచితో ఉంటే పవన్ జీవితం ముగిసిపోయినట్టేనని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలనులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం జగన్ అమలు చేస్తున్న నవరత్నాలను చంద్రబాబు నవమోసాలుగా పేర్కొనడం ఆయన నైజానికి నిదర్శనమన్నారు. నవరత్నాల ద్వారా రాష్ట్రంలోని కోట్లాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. వయస్సు పెరిగే కొద్ది ప్రతీ మనిషిలోనూ హుందా తనం పెరుగుతుందన్నారు. అయితే, చంద్రబాబు విషయంలో అది కనిపించడం లేదన్నారు. మరింత దుర్మార్గంగా ఆలోచన చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఆలోచన గత 14 ఏళ్ల కాలంలో చంద్రబాబుకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఇదేం కర్మ? అని అతను పశ్చాత్తాపం పడితే సామాన్య ప్రజలు సానుభూతి చూపించేవారన్నారు. అలాంటి పశ్చాత్తాపం చంద్రబాబులో ఇసుమంతైనా కనిపించడం లేదన్నారు. జగన్ పాలనకు రాష్ట్ర ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. గత నాలుగేళ్ళ కాలంలో దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకాలను అమలు చేసి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఎలాంటి రాజకీయ సిద్ధాంతం లేని పార్టీ జనసేన అని వ్యాఖ్యానించారు. పవన్, చంద్రబాబులు తలకిందులుగా తపస్సు చేసినా అధికారంలోకి రాలేరన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కట్టా రంగబాబు, ఉప సర్పంచ్ అడపా అప్పలరాజు, ఎంపీటీసీ సభ్యులు నార్ని శంకరరావు, మార్లపూడి సుబ్బారావు, నార్ని నాగేశ్వరరావు (నాగులు), సొసైటీ చైర్మన్లు వెలిశెట్టి నరేంద్రకుమార్, చిక్కాల సత్యనారాయణ, ఎంపీడీవో వేణుగోపాల్ పాల్గొన్నారు.

చలివేంద్రాలు.. చలువ పందిళ్లు..

పట్టణాల్లో ఏర్పాటుపై కలెక్టర్ సమీక్ష



చలువ పందిళ్లు, చలివేంద్రాల ఏర్పాటుపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ పి.ప్రశాంతి

భీమవరం(ప్రకాశం చౌక్): జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో చలువ పందిళ్లు, చలివేంద్రాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఆమె జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో చలువ పందిళ్లు, చలివేంద్రాలు, జీఎస్‌డబ్ల్యూఎస్ సర్వీసులు, స్పందన, టిడ్కో హౌసింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నుంచి 15 రోజుల పాటు వేసవి ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా ప్రజలు సంచరించే కూడళ్ళు, మార్కెట్లు, తదితర ప్రదేశాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొంతుతారన్నారు. ఇప్పటికే భీమవరం పట్టణంలోని బుధవారం మార్కెట్, బస్టాండ్ ప్రాంతాల్లో చలువ పందిళ్లు ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశామన్నారు. ఇదే తరహాలో జిల్లాలోని మిగతా పట్టణ ప్రాంతాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని అదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో షాపింగ్ మాల్స్ ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు ఇతర కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. చలివేంద్రాల్లో బార్లీ, రాగి జావ, మజ్జిగ వంటి పానీయాలను నాణ్యతతో అందించేలా చూడాలన్నారు.

వార్డు సచివాలయాల్లో సర్వీసులను నిర్ణీత గడువులోపుగా అందించాలన్నారు. స్పందన ఫిర్యాదులలో సంతృప్తికరమైన పరిష్కారాన్ని చూపకపోవడంతోనే పిటిషన్లు తిరిగి ఓపెన్ అవుతున్నాయని అలా జరగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. టిడ్కో గృహ నిర్మాణాలు 75 శాతం పూర్తయిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లోన్లు మంజూరును కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి కేసీహెచ్ అప్పారావు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎస్‌వీవీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

29న సమీక్షా మండలి సమావేశం

జిల్లా సమీక్షా మండలి సమావేశం 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ పి.ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ధాన్యం సేకరణ, రీ సర్వే, గడపగడపకు మన ప్రభుత్వం, పేదల ఇళ్ల నిర్మాణాలు, ఫ్యామిలీ ఫిజీషియన్, మనబడి నాడు-నేడు తదితర అంశాలపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

పథకాలపై సమీక్షలో పాల్గొన్న కలెక్టర్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో జగనన్నకి చెబుదాం, పేదల ఇళ్ల నిర్మాణాలు, భూ హక్కు-భూ రక్ష, నాడు-నేడు పథకాలపై సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ యు.రవి ప్రకాష్, డీఆర్‌ఓ కె.కృష్ణవేణి, భీమవరం ఆర్డీవో దాసిరాజు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రేపటి వరకు కాలువలకు సాగునీరు

ఉండి: ఈ నెల 30వ తేదీ వరకు పంట కాలువలకు సాగునీటిని సరఫరా చేస్తున్నట్లు ఈఈ ఎం.దక్షిణామూర్తి తెలిపారు. ఉండి సబ్ డివిజన్ ఇరిగేషన్ కార్యాలయాన్ని, యండగండిలో నిర్మిస్తున్న సర్‌ప్లస్ వియ్యర్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉండిలో ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో వరి పంటకు ఎక్కడా సాగునీటి ఎద్దడి లేకుండా పూర్తిస్థాయిలో సరఫరా చేసినట్లు ఆయన తెలిపారు. పంటకు అవసరాన్ని బట్టి ఈ సీజన్‌లో ఇంతవరకు నీరందించామన్నారు. 30వ తేదీ వరకూ కాలువలకు నీటి సరఫరా చేస్తామన్నారు. అన్ని గ్రామ పంచాయతీల అధికారులు తాగునీటి అవసరతను బట్టి మంచినీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని సూచించారు. యండగండి పరిధిలో యనమదుర్రు ఉండి పంట కాలువలకు మధ్యన నిర్మాణం చేస్తున్న సర్‌ప్లస్ వియ్యర్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. నిర్మాణం పూర్తయితే ఉండి పంటకాలువలోని అవసరతకు మించి వచ్చే నీటిని యనమదుర్రు డ్రెయిన్‌లోకి పంపించే అవకాశం ఉంటుందన్నారు. దీనివల్ల ముంపు నుంచి రైతులను కాపాడవచ్చన్నారు. ఉండి సబ్ డివిజన్‌లో రూ.20 కోట్లతో ఓ అండ్ ఎం పనుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అనంతరం ఉండి ఇరిగేషన్ కార్యాలయంలో రోజువారీ కూలీపై లస్కర్లుగా పనిచేస్తున్న సిబ్బందికి గతేడాది నుంచి జీతాలు రాకపోవడంతో సదరు సిబ్బంది తమ సమస్యను ఈఈ దృష్టికి తేగా ఆయన అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో డీఈఈ పీఎస్‌వీఎస్ మూర్తి, ఏఈఈ ప్రసాదరాజు, క్వాలిటీ కంట్రోల్ డీఈఈ జేవీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు మంత్రి దాడిశెట్టి

సాక్షి, భీమవరం: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దాడిశెట్టి రాజా ఈ నెల 29న జిల్లాకు రానున్నట్లు జిల్లా సమాచార శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. శనివారం ఉదయం 10 గంటలకు భీమవరం చేరుకుని మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో నిర్వహించే డీఆర్‌సీ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

రేపటి నుంచి బ్రహ్మోత్సవ వైభవం

- శ్రీవారి తిరుకల్యాణోత్సవాలు ప్రారంభానికి సర్వం సిద్ధం
- మే 4న రాత్రి శ్రీవారి తిరుకల్యాణం



ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రం, (అంతరచిత్రం) ఉభయ దేవేరులతో శ్రీవారు



శ్రీవారి పాదుకా మండపం వద్ద తాటాకు పందిరి నిర్మిస్తున్న సిబ్బంది

ద్వారకాతిరుమల: అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన చిన్నతిరుమలేశుడి బ్రహ్మోత్సవాలు ఇలలో ఓ అద్భుతం. క్షేత్రంలో ఈ నెల 30 నుంచి మే 7 వరకు సాగే వైశాఖమాస దివ్య బ్రహ్మోత్సవాలను ద్వారకాతిరుమల దేవస్థానం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనుంది. ఈ ఉత్సవాలు శ్రీవారి వైభవాన్ని చాటనున్నాయి. ప్రతి ఏటా క్షేత్రంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను రెండుసార్లు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ క్రమంలోనే ఈనెల 30 నుంచి శ్రీవారి వైశాఖమాస బ్రహ్మోత్సవాలను కన్నులపండువగా నిర్వహించనున్నారు. ఉత్సవాలు జరిగే రోజుల్లో స్వామివారు ఉభయ దేవేరులతో కలిసి ఉదయం, సాయంత్రం పలు వాహనాలపై తిరువీధుల్లో విహరించనున్నారు. ఆలయ ముఖ మండపంలో శ్రీవారు రోజుకో విశేష అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. తూర్పురాజగోపుర ప్రాంతంలోని శ్రీహరి కళాతోరణ వేదికపై ఉదయం నుంచి రాత్రి వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.

ఊపందుకున్న ఏర్పాట్లు

బ్రహ్మోత్సవాలకు సమయం ఆసన్నమవడంతో ఏర్పాట్లు ఊపందుకున్నాయి. స్వామివారి వాహనాలను శుభ్రం చేయడం, ఆలయ పరిసరాల్లో తాటాకు పందిళ్లు నిర్మించడం, విద్యుద్దీప అలంకారాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

సాధారణ భక్తులకు పెద్దపీట



బ్రహ్మోత్సవాలకు విచ్చేసే వీఐపీలు, వీవీఐపీలతో పాటు సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తాం. ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 30 నుంచి వచ్చేనెల 7 వరకు నిత్యార్జిత కల్యాణాలు, ఆర్జిత సేవలను రద్దు చేశాం.

– వేండ్ర త్రినాథరావు, శ్రీవారి దేవస్థానం ఈఓ

శ్రీవారి ప్రత్యేక అలంకారాలు ఇవీ..

- ఈనెల 30న శ్రీ భూసమేత మహావిష్ణువు
- మే 1న కాళీయమర్దనం
- 2న శ్రీరామ శివ ధనుర్భంగం
- 3న సత్యభామ శ్రీకృష్ణుడు
- 4న మోహిని
- 5న గురువాయుర్ కృష్ణ
- 6న నవనీత కృష్ణ
- 7న శయన మహావిష్ణు

క్షేత్ర చరిత్ర ఇదీ..

ద్వారకామహర్షి తపోఫలితంగా ఉద్భవించిన ఈ క్షేత్రంలో స్వయంభూ చినవెంకన్న పుట్టలో వెలిశారు. అందువల్ల పాదపూజ కోసం పెద్దతిరుపతి నుంచి శ్రీవారిని తెచ్చి స్వయంభూ వెనుక ప్రతిష్ఠించారు. దాంతో ఒకే అంతరాలయంలో స్వామివారు ద్విమూర్తులుగా కొలువై ఉండటంతో ఏటా వైశాఖ మాసంలో చినవెంకన్నకు, ఆశ్వయుజ మాసంలో ప్రతిష్ఠ స్వామికి ఇక్కడ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.

ఉత్సవాలు జరిగేదిలా..

- ఈనెల 30 న ఉదయం శ్రీవారిని పెండ్లి కుమారుడు, అమ్మవార్లను పెండ్లి కుమార్తెలుగా చేస్తారు. రాత్రి 7 గంటల నుంచి గజవాహనంపై గ్రామోత్సవం జరుపుతారు.
- మే 1న రాత్రి 7 గంటల నుంచి అంకురార్పణ, రుత్విగ్వరణ అనంతరం ధ్వజారోహణ నిర్వహిస్తారు. రాత్రి 9 గంటల నుంచి హంసవాహనంపై గ్రామోత్సవం
- 2న ఉదయం 7 గంటల నుంచి సూర్యప్రభ, రాత్రి 7 గంటల నుంచి చంద్రప్రభ వాహనంపై గ్రామోత్సవం
- 3న ఉదయం 7 గంటల నుంచి హనుమద్వాహనంపై గ్రామోత్సవం, రాత్రి 7 గంటల నుంచి ఎదుర్కోలు ఉత్సవం, రాత్రి 8.30 నుంచి వెండి శేషవాహనంపై గ్రామోత్సవం
- 4న రాత్రి 8.30 గంటల నుంచి శ్రీ స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం వైభవంగా జరుగుతుంది. అనంతరం వెండి గరుడ వాహనంపై గ్రామోత్సవం, ఉదయం 7 గంటల నుంచి సింహ వాహనంపై తిరువీధి సేవ జరుగుతుంది.
- 5న రాత్రి 7.30 గంటల నుంచి క్షేత్ర పురవీధుల్లో రథోత్సవం
- 6న ఉదయం 10.30 గంటల నుంచి చక్రవారి-అవభృథోత్సవం, మధ్యాహ్నం 3 గంటల నుంచి వేద సభ, రాత్రి 7 గంటల నుంచి పూర్ణాహుతి, మౌనబలి, ధ్వజావరోహణ, రాత్రి 8 గంటల నుంచి అశ్వవాహనంపై గ్రామోత్సవం
- 7న ఉదయం 9 గంటల నుంచి చూర్ణోత్సవం, వసంతోత్సవం, రాత్రి 7 గంటల నుంచి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగము-పవళింపు సేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

క్షేత్రానికి చేరుకునేదిలా..

సుదూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు రైల్వే మార్గంగుండా ద్వారకాతిరుమలకు 17 కిలో మీటర్ల దూరంలో ఉన్న భీమడోలు రైల్వేస్టేషన్‌కు చేరుకొని అక్కడినుంచి ఆర్టీసీ బస్సులు, ఆటోలు ద్వారా క్షేత్రానికి చేరుకోవాలి. ఏలూరు, నరసాపురం, తాడేపల్లిగూడెం, జంగారెడ్డిగూడెం, రాజమండ్రి ఇలా ఏప్రాంతం నుంచి అయినా బస్సుల ద్వారా నేరుగా క్షేత్రానికి చేరుకోవచ్చు.

కెరీర్ ప్రోగ్రాం ద్వారా ఉద్యోగావకాశాలు

ఉండి: రాష్ట్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీల్లో ఒకటైన హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సంస్థ హెచ్‌సీఎల్ టెక్‌బీ కెరీర్ ప్రోగ్రాం ద్వారా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎ.కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల 8వ తేదీ ఉదయం 9 నుంచి భీమవరం డీఎన్నార్ కళాశాలలో నిర్వహించే క్యాంపస్ డ్రైవ్‌కు 12వ తరగతి మ్యాథ్స్ లేదా బిజినెస్ మ్యాథ్స్‌లో 2021, -22, -23 సంవత్సరాల్లో 60 కంటే ఎక్కువ శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు. ముందుగా హెచ్‌సీఎల్ టెక్‌బీ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. కెరీర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (క్యాట్) పరీక్ష అనంతరం ప్రత్యేక అంశంపై ఎస్సే రైటింగ్, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు హెచ్‌సీఎల్‌టీబీ ఆంధ్రప్రదేశ్ అనే ఆన్‌లైన్ లింక్‌లో నమోదు చేసుకుని 8వ తేదీన డీఎన్నార్ కాలేజీకి ఆధార్, విద్యా ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 89196 84670కు కాల్ చేయాలని కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

మోటారు సైకిళ్ల చోరీపై కేసు

సాక్షి, భీమవరం: భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్ వద్ద పార్కుచేసిన మోటారు సైకిళ్లు జనవరి నెలలో అపహరణకు గురైనట్టు పోలీసులకు శుక్రవారం వేర్వేరు ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు కేసులను దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్సై రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ చక్రవర్తి కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.




ప్రతి ఇంటా.. సంక్షేమ పంట

తాడేపల్లిగూడెం రూరల్ : ఆరుగొలనులో లబ్ధిదారునితో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తణుకులో : మహిళలకు చేకూరిన లబ్ధిని వివరిస్తున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

కొప్పాక హెడ్ మాస్టర్ సస్పెన్షన్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): పెదవేగి మండలం కొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ ప్రసన్నాంజనేయులును విధుల నుంచి సస్పెండ్ చేస్తూ పాఠశాల విద్యా శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.నాగమణి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రసన్నాంజనేయులు పాఠశాలలోని ఉపాధ్యాయినిలతో అమర్యాదకరంగా ప్రవర్తించడం, మానసికంగా హింసించడం, ఎంతఓ ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా విద్యాశాఖాధికారితో తన సెలవు విషయం తెలపడం, సెలవు అనంతరం నేరుగా విధుల్లో చేరడం, విద్యార్థులతో సొంత పనులు చేయించుకోవడం వంటి ఆరోపణలపై చేసిన విచారణ నివేదిక జిల్లా విద్యాశాఖాధికారి ఎస్‌వీ రవిసాగర్ రీజనల్ జాయింట్ డైరెక్టర్‌కు సమర్పించారు. ఈ మేరకు ప్రసన్నాంజనేయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుని విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులిచ్చారు.

70 మందికి జరిమానాలు

తణుకు : తణుకు మండలం పైడిపర్రు జాతీయ రహదారిని ఆనుకుని 2022 జనవరిలో కోడిపందేలు, పేకాట, గుండాట ఆడిన 70 మందికి జరిమానాలు విధించినట్టు తణుకు రూరల్ సీఐ సీహెచ్ ఆంజనేయులు తెలిపారు. వీరిని అప్పట్లో సంక్రాంతిని పురస్కరించుకుని నిర్వహించిన కోడిపందాల్లో అదుపులోకి తీసుకుని, రూ.3.50 లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. ఈ కేసుల్లో నిందితులను శుక్రవారం తణుకు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పి.బాబు ఎదుట హాజరుపరచగా ఇద్దరికి రూ.2 వేలు, మిగిలిన 68 మందికి రూ.500 చొప్పున జరిమానా విధించినట్టు సీఐ వెల్లడించారు.

చోరీల కేసులో శిక్ష ఖరారు

నరసాపురం రూరల్: మొగల్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 2019లో జరిగిన దొంగతనం, నేరాలు రుజువుకావడంతో న్యాయమూర్తి శుక్రవారం శిక్ష విధించారు. జెట్టిపాలెంకు చెందిన కాటిక శ్యాంబాబు, ముత్యాలపల్లికి చెందిన కవురు ముత్యాలరావు ఇళ్లల్లో బంగారం, వెండి వస్తువుల చోరీపై అప్పటి మొగల్తూరు ఎస్సై మదీనా బాషా కేసు నమోదు చేశారు. లేళ్ల రంగారావు, గంటా రంగారావు, గంటా ప్రభుకుమార్ అనే వ్యక్తులను అరెస్టుచేసి, సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వాదోపవాదాల అనంతరం పైనపేర్కొన్న ముద్దాయిలకు జడ్జి కె.శ్రీనివాస్ ఆరునెలల కఠిన కారాగా శిక్ష విధించారు. కేసును ఏపీపీ వాదించగా, సీఐ సురేష్, ఎస్సై వీరబాబు, కోర్టు కానిస్టేబుల్ గంగరాజు సహకరించారు.

జల్సాల కోసం దొంగతనాలు

ఒంగోలు టౌన్: తాళ్లూరులో దొంగతనం కేసులో ఐదుగుర్ని అరెస్టు చేసి, రూ.43.50 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ మలికా గర్గ్ విలేకర్లకు వెల్లడించారు. కిరాణా దుకాణం నిర్వహించే తాళ్లూరుకు చెందిన చండోలు శ్రీనివాసరావు గత నెల మార్చి 7న కుటుంబసభ్యులతో కలిసి సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్లకెళ్లారు. రాత్రి తిరిగి ఇంటికి వచ్చి తలుపులు తెరిచి చూడగా వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బంగారు ఆభరణాలు, సొమ్ము కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్పీ మలికా గర్గ్ అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్‌రావు, దర్శి డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బృందం తాళ్లూరు మండలం శివరాంపురం గ్రామ శివార్లలో ఎన్ఎస్పీ కాలువ వద్ద నిందితులను శుక్రవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.40 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, కారును స్వాధీనం చేసుకున్నారు.

నిందితులంతా బంధువులే..

నిందితులంతా బంధువులే. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వనపర్తి రాజు ప్రస్తుతం అద్దంకి మండలం ధేనువకొండలో నివశిస్తున్నాడు. వివిధ జిల్లాల్లో ఇతనిపై 17 కేసులు నమోదై ఉన్నాయి. రాజు దొంగతనాలు చేస్తూ వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తుంటాడు. వివాహం జరిగిన తరువాత చిన్నచిన్న కూలీ పనులు చేసుకుంటున్న రాజు కరోనా సమయంలో పొన్నలూరు మండలం తేటిపేటకు చెందిన చలంచర్ల మల్లికార్జున, అతడి తండ్రి ఆంజనేయులు, తమ్ముడు చెంచయ్య, రాజు బావమర్ది కొమరగిరి పేరయ్యలతో కలిసి దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

31-31-21, గ్రౌండ్ & 1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం-530 020 ఫోన్ : 0891 - 2957045 ఇ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com

సెక్యూర్డ్ అస్సెట్లు/స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఈ-వేలం ప్రకటన (ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూలులోని రూల్ 52(2) ప్రకారం)

ఒ.ఎ.నెం.393/2016 లోగల ఆర్.పి.నెం.72/2018

1) ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, దానవాయిపేట బ్రాంచ్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా మరియు శ్రీ ప్రమోద్ దాస్ మరియు ఇతరుల మధ్యగల ఒ.ఎ.నెం.393/2016 లో రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్ 1993కు ఐకాయిన్నన్న బకాయిల రికవరీ నిమిత్తం 19(22) విభాగం క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం, ఏ.పి. వారిచే జారీ చేయబడిన 22-01-2018 తేది నాటి రికవరీ సర్టిఫికెట్‌ను అమలు నిమిత్తం దీనిని దిగువ సంతకందారుకు పంపబడినది.

2) రికవరీ సర్టిఫికెట్ ద్వారా కవర్ చేయబడిన రూ.1,06,66,069/- (అక్షరాలా ఒక్క కోటి ఆరు లక్షల అరవైఆరు వేల అరవైతొమ్మిది రూపాయలు మాత్రమే), వడ్డీ, ఖర్చులు మొ॥ వాటితో కలిపి దిగువ తెలిపిన సర్టిఫికెట్ బకాయిదారుల నుండి రికవరీ నిమిత్తం ఆర్.పి.నెం.72/2018 లోని ఉత్తర్వులను అమలుజేయడానికి దిగువ సంతకందారు నిర్ణయింపబడినది. (సిడి 1) శ్రీ ప్రమోద్ దాస్, తండ్రి : [illegible], హెచ్.నెం.188/3, హైదర్‌గూడ గ్రామము, హైదరాబాద్, హిమాయత్‌నగర్, (సిడి 2) శ్రీ [illegible], తండ్రి : రామరాజు, డి.నెం.3-76, కలవపూడి, కాళ్ళ మండలం, పశ్చిమగోదావరి జిల్లా, (సిడి 3) శ్రీ మోక చానయ్య, తండ్రి : పెద అప్పలస్వామి, డి.నెం.2-23, రామాలయం వీధి, గుమ్ములూరు, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, (సిడి 4) శ్రీ యస్‌విఆర్ మోహనరావు, తండ్రి : రాములు, డి.నెం.20-105/1-8, వివేకానంద నగర్ కాలనీ, ఆకివీడు, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, (సిడి 5) శ్రీ జి. గోవర్ధనరావు, తండ్రి : పురుషోత్తం, డి.నెం.24-18-27/1, డీఎన్ఆర్ కాలేజ్ రోడ్, శ్రీ రామపురం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా.

3) డి.31-12-2022 నాటికి రూ.2,99,22,532/- (డి.31-12-2022 నాటికి వడ్డీ లెక్కింపబడింది) మరియు తదనంతర వడ్డీ మరియు ఖర్చులు, వేలం అమ్మకం క్రింద రికవరీ ప్రొసీడింగ్స్‌లో ఉత్పన్నమైన ఖర్చులు చెల్లించవలసి వుంది.

4) రికవరీ సర్టిఫికెట్ పరిశీలించినమీదట దిగువ తెలిపిన సర్టిఫికెట్ బకాయిదారుల యొక్క షెడ్యూలు ఆస్తులను సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఈ-ఆక్షన్ అమ్మకం పద్ధతిలో విక్రయించేందుకు దిగువ సంతకందారు ఆదేశించబడినది. [illegible] వేలం తేది, బిడ్ ఫారంను సమర్పించడానికి చివరి తేది, రిజర్వుధర, ధరావత్తు, బిడ్ పెంపు మొత్తం మరియు వేలం సమయం వివరాలు ప్రతి ఐటమ్/ ఆస్తి వివరాలు ఈక్రింద తెలియజేయబడినవి.

వేలము తేది : డి.03-06-2023, బిడ్ కొరకు చివరి తేది : 01-06-2023 (సా॥ 4-00 గం॥లకు)

షెడ్యూలు & ఐటమ్ నెం.	ఆస్తి యొక్క విస్తీర్ణం & ప్లాట్ నెం.	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రూ.)	బిడ్ పెంపు మొత్తం	వేలం జరుగు సమయం*
షెడ్యూలు - ఎ లోని ఐటమ్ నెం.1	ప్లాట్ నెం.403 నుండి 409కి చెందిన 1400 చ॥గజాలు మరియు ప్లాట్ నెం.410కి చెందిన 192 చ॥గజాలు, మొత్తం 1593 చ॥గజాల విస్తీర్ణం.	₹ 50,97,600/-	₹ 5,09,760/-	₹ 50,000/-	ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 12.00 గం॥ వరకు
షెడ్యూలు - ఎ లోని ఐటమ్ నెం.2	ప్లాట్ నెం.1,2, 411 నుండి 417 కి చెందిన 2181 చ॥గజాల విస్తీర్ణం.	₹ 69,79,200/-	₹ 6,97,920/-	₹ 50,000/-	
షెడ్యూలు - ఎ లోని ఐటమ్ నెం.3	ప్లాట్ నెం.313 నుండి 322, 342 నుండి 351 కి చెందిన 4266 చ॥గజాల విస్తీర్ణం.	₹ 1,36,51,200/-	₹ 13,65,120/-	₹ 1,00,000/-	
షెడ్యూలు - సి లోని ఐటమ్ నెం.1	533.32 చ॥గజాలు (ప్లాట్ నెం.189/బి, 190/బి)	₹ 63,99,840/-	₹ 6,39,984/-	₹ 50,000/-	
షెడ్యూలు - సి లోని ఐటమ్ నెం.2	266.66 చ॥గజాలు (ప్లాట్ నెం.192/బి)	₹ 31,99,920/-	₹ 3,19,992/-	₹ 25,000/-	
షెడ్యూలు - సి లోని ఐటమ్ నెం.3	266.66 చ॥గజాలు (ప్లాట్ నెం.259/బి)	₹ 31,99,920/-	₹ 3,19,992/-	₹ 25,000/-	
షెడ్యూలు - సి లోని ఐటమ్ నెం.4	ప్లాట్ నెం.252 నుండి 256, 263 నుండి 267 కి చెందిన 2666.66 చ॥గజాల విస్తీర్ణం.	₹ 3,19,99,900/-	₹ 31,99,990/-	₹ 1,00,000/-	
షెడ్యూలు - డి లోని ఐటమ్ నెం.1	(దస్తావేజు నెం.213/2010 ప్రకారం) 1210 చ॥గజాలు లేదా ఎ.0-10 గుంట్లు	₹ 8,47,000/-	₹ 84,700/-	₹ 10,000/-	
షెడ్యూలు - డి లోని ఐటమ్ నెం.2	(దస్తావేజు నెం.214/2010 ప్రకారం) 1210 చ॥గజాలు లేదా ఎ.0-10 గుంట్లు	₹ 8,47,000/-	₹ 84,700/-	₹ 10,000/-	
షెడ్యూలు - డి లోని ఐటమ్ నెం.3	(దస్తావేజు నెం.215/2010 ప్రకారం) 1210 చ॥గజాలు లేదా ఎ.0-10 గుంట్లు	₹ 8,47,000/-	₹ 84,700/-	₹ 10,000/-	
షెడ్యూలు - డి లోని ఐటమ్ నెం.4	(దస్తావేజు నెం.216/2010 ప్రకారం) 1210 చ॥గజాలు లేదా ఎ.0-10 గుంట్లు	₹ 8,47,000/-	₹ 84,700/-	₹ 10,000/-	

*వేలం ముగిసేలోగా బిడ్ జరిగితే, ప్రతిదానికి 5 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజ్ అనగా ఒక్కొక్కదానికి 5 నిమిషాల చొప్పున ఈ-వేలం ముగింపు సమయం పొడిగింపబడును.

5) సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఈ-ఆక్షన్‌లో అమ్మకం నిమిత్తం పాల్గొనవచ్చునదిగా ప్రజలను కోరడమైనది. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు : మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి : శ్రీ ధరణి కృష్ణ, నెం.9948182222, ఇ మెయిల్ ఐడి : andhra@c1india.com.

6) ఈ-ఆక్షన్ యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com చూడవల్సినదిగా ఆసక్తిగల అభ్యర్థులు/ బిడ్డర్‌లను కోరడమైనది. [illegible]

7) వేలములో పాల్గొనే ఉద్దేశ్యము గల అభ్యర్థులు ధరావత్తు సొమ్మును ఆర్‌టిజియస్/నెఫ్ట్/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కలెక్షన్ అకౌంట్ నెం.09434915010026, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, దానవాయిపేట బ్రాంచ్, ఐయఫ్‌యస్‌సి కోడ్ : IBKL0000094 [illegible]

[illegible]

సం/- జి.ఎస్.యస్.వి.యస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్ - 2
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

31-31-21, గ్రౌండ్ & 1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం-530 020
ఫోన్ : 0891 - 2957045 ఇ-మెయిల్ : ro2.drtvpatnam@gmail.com

సెక్యూర్డ్ అస్సెట్లు/స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఈ-వేలం ప్రకటన

(ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూలులోని రూల్ 52(2) ప్రకారం)

ఒ.ఎ.నెం.785/2016 లోగల ఆర్.పి.నెం.380/2018

1) ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా మరియు శ్రీ డి.బాల నాగేశ్వరరావు & ఇతరుల మధ్యగల ఒ.ఎ.నెం.785/2016 లో రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్ 1993కు ఐకాయిన్నన్న బకాయిల రికవరీ నిమిత్తం 19(22) విభాగం క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం, ఏ.పి. వారిచే జారీ చేయబడిన 17-01-2018 తేది నాటి రికవరీ సర్టిఫికెట్‌ను అమలు నిమిత్తం దీనిని దిగువ సంతకందారుకు పంపబడినది.

2) రికవరీ సర్టిఫికెట్ ద్వారా కవర్ చేయబడిన రూ.4,08,10,464/- (అక్షరాల నాలుగు కోట్ల ఎనిమిది లక్షల పది వేల నాలుగు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే), వడ్డీ, ఖర్చులు మొ॥ వాటితో కలిపి దిగువ తెలిపిన సర్టిఫికెట్ బకాయిదారుల నుండి రికవరీ నిమిత్తం ఆర్.పి.నెం.380/2018 లోని ఉత్తర్వులను అమలుజేయడానికి దిగువ సంతకందారు నిర్ణయింపబడినది. (సిడి-1) శ్రీ డి.బాల నాగేశ్వరరావు, తండ్రి : డి.వెంకటేశ్వరరావు, రైల్వే స్టేషన్ దగ్గర, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235, (సిడి-2) శ్రీ డి.సన్నిధి రామ సత్యనారాయణమూర్తి, తండ్రి: ఎస్.త్రిమూర్తులు, డి.నెం. 3-7, ఆకివీడు గ్రామం, పశ్చిమ గోదావరి జిల్లా-534235, (సిడి-3) శ్రీ వేములపల్లి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: వి.వెంకటరావు, డి.నెం.17-104, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235, (సిడి-4) శ్రీ పేర్ల శ్రీనివాసరావు, తండ్రి: పి.నాగభూషణం, డి.నెం.20-40, వివేకానందా కాలని, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235, (సిడి-5) శ్రీ పూసపాటి రాధాకృష్ణంరాజు, తండ్రి: పి. నాగరాజు, డి.నెం.1-81, మెయిన్ రోడ్డు, వీరవాసరం గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, (సిడి-6) శ్రీ ఉటుకూరి సురేష్ రాజు, తండ్రి: వి.రామరాజు, డి.నెం.3-80, మెయిన్ రోడ్డు, కలవపూడి గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, (సిడి-7) శ్రీ నేరేళ్ళ వెంకట రామ మోహనరావు, తండ్రి: రాములు, డి.నెం.17-74, రైల్వే స్టేషన్ దగ్గర, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235, (సిడి-8) శ్రీమతి నేరేళ్ళ వెంకట రుక్మిణి సుజాత, భర్త: ఎన్‌విఆర్ మోహనరావు, డి.నెం.17-74, రైల్వే స్టేషన్ దగ్గర, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235,

3) డి.31-12-2022 నాటికి రూ.11,48,78,062/- (డి.31-12-2022 నాటికి వడ్డీ లెక్కింపబడింది) మరియు తదనంతర వడ్డీ మరియు ఖర్చులు, వేలం అమ్మకం క్రింద రికవరీ ప్రొసీడింగ్స్‌లో ఉత్పన్నమైన ఖర్చులు చెల్లించవలసి వుంది.

4) రికవరీ సర్టిఫికెట్ పరిశీలించిన మీదట దిగువ తెలిపిన సర్టిఫికెట్ బకాయిదారుల యొక్క షెడ్యూలు ఆస్తులను సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఈ-అక్షన్ అమ్మకం పద్ధతిలో విక్రయించేందుకు దిగువ సంతకందారు ఆదేశించబడినది. వేలం తేది, సమయం దిగువ ఇవ్వబడినది. వేలం తేది, బిడ్ ఫారంను సమర్పించడానికి చివరి తేది, రిజర్వుధర, ధరావత్తు, బిడ్ పెంపు మొత్తం మరియు వేలం సమయం వివరాలు ప్రతి ఐటమ్/ ఆస్తి వివరాలు ఈక్రింద తెలియజేయబడినవి.

వేలము తేది : డి.03-06-2023, బిడ్ కొరకు చివరి తేది : 01-06-2023 (సా॥ 4-00 గం॥లకు)

షెడ్యూలు	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వుధర	ధరావత్తు	బిడ్ పెంపు మొత్తం	వేలం జరుగు సమయం*
షెడ్యూలు - బి	ఎ.2.00 గుంటల వ్యవసాయ బీడుభూమి	₹ 3,20,00,000/-	₹ 32,00,000/-	₹ 1,00,000/-	ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 12.00 గం॥ వరకు
షెడ్యూలు - సి	ఎ.2.00 గుంటల వ్యవసాయ బీడుభూమి	₹ 3,20,00,000/-	₹ 32,00,000/-	₹ 1,00,000/-	
షెడ్యూలు - డి	ఎ.2.00 గుంటల వ్యవసాయ బీడుభూమి	₹ 3,20,00,000/-	₹ 32,00,000/-	₹ 1,00,000/-	

*వేలం ముగిసేలోగా బిడ్ జరిగితే, ప్రతిదానికి 5 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజ్ అనగా ఒక్కొక్కదానికి 5 నిమిషాల చొప్పున ఈ-వేలం ముగింపు సమయం పొడిగింపబడును.

5) సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఈ-అక్షన్‌లో అమ్మకం నిమిత్తం పాల్గొనవచ్చునదిగా ప్రజలను కోరడమైనది. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు : మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి : శ్రీ ధరణి కృష్ణ, నెం.9948182222, ఇ మెయిల్ ఐడి : andhra@c1india.com.

6) ఈ-అక్షన్ యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com చూడవల్సినదిగా ఆసక్తిగల అభ్యర్థులు/ బిడ్డర్‌లను కోరడమైనది. అమ్మకం లావాదేవీల్లో ఈ-అక్షన్‌లో పాల్గొనే నిమిత్తం మరియు తమ బిడ్ ఫారాల సమర్పణ కొరకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, హెల్ప్, విధానం, ఈ-అక్షన్ గురించి ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలెను.

7) వేలములో పాల్గొనే ఉద్దేశ్యము గల అభ్యర్థులు ధరావత్తు సొమ్మును ఆర్‌టిజియస్/నెఫ్ట్/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కలెక్షన్ అకౌంట్ నెం.09434915010026, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, రాజమండ్రి బ్రాంచ్, రాజమండ్రి, ఐయఫ్‌యస్‌సి కోడ్ : IBKL0000094 మరియు బిడ్ ఫామ్ను ఆన్‌లైన్‌లో సమర్పించుటకు చివరి తేదీని పైన పేర్కొన్న పట్టికలో వివరించిన విధంగా ధరావత్తు జమచేసిన ప్రూఫ్, పాన్ కార్డ్, చిరునామా మరియు ఐడి ప్రూఫ్‌ను పైన తెలిపిన పట్టికలో తెలిపిన చివరితేదిలోగా మరియు బిడ్ ఫామ్ యొక్క హార్డ్ కాపీని పూర్తిగా వివరములతో నింపి పైన తెలిపిన డాక్యుమెంట్లను స్వీయనిర్ధారణ సంతకంతో రిజిస్టర్ పోస్ట్‌ద్వారాగాని/ స్పీడ్ పోస్ట్ ద్వారాగాని/ కొరియర్ ద్వారా గాని దిగువ సంతకందారుకు డి.02-06-2023న సాయంత్రం 4.00 గం॥లలోపు దిగువ సంతకందారుకు చేరవలెను. ఏవిధమైన తపాలాశాఖవారి ఆలస్యములకు మాకు సంబంధం లేదు.

8) ఆసక్తిగలవారు వేలం అమ్మకానికి వుంచబడిన ఆస్తి యొక్క టైటిల్ గురించి విచారణలు, షెడ్యూలు ఆస్తుల యొక్క తనిఖీ, టైటిల్ డీడ్‌ల యొక్క కాపీలు మరియు ఇటీవలి ప్రతిబంధక సర్టిఫికెట్‌ల కొరకు శ్రీ కె.వి కృష్ణయ్య, డిజియమ్ & బ్రాంచ్ హెడ్, మొబైల్ నెం. 9703200556, ల్యాండ్‌లైన్ నెం.0883-2433335 ఈ మెయిల్ ఐడి : rb094@idbi.co.in ద్వారా సంప్రదించవల్సిందిగా కోరడమైనది. ఈ దిగువ సంతకందారు అమ్మకం ధృవీకరించిన సఫలీకృత బిడ్డరుకు బ్యాంకు యొక్క బ్రాంచి హెడ్ ఆస్తికి సంబంధించిన టైటిల్‌డీడ్ డాక్యుమెంట్లను (క్రింద పేర్కొన్న వరుస నెం.లు 8ఎ, 8బి, 8సి, & 8డి, వద్ద పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు లోబడి) అందజేస్తారు.

8ఎ) వేలం కోసం ఉంచిన ఆస్తులు 2018 ఎఫ్‌ఐఆర్ నెం.ఆర్‌సి 02(ఎ) ప్రకారం, సిబిఐ, ఎసిబి, విశాఖపట్నం దర్యాప్తులో ఉన్నాయని మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, విశాఖపట్నం, విచారణలో ఉన్నాయని ఆసక్తి ఉన్న బిడ్డర్లు గమనించవలసిందిగా కోరడమైనది.

8బి) సిబిఐ, ఎసిబి, విశాఖపట్నం 26-04-2018 & 06-07-2021 నాటి లేఖ ప్రకారం సిబిఐ నుండి నిర్దిష్ట అనుమతి లేకుండా ఒరిజినల్ టైటిల్ డీడ్‌లను విడుదల చేయవద్దని బ్యాంకుకు సూచించారు. అయితే, వేలంలో విజయవంతమైన కొనుగోలుదారు పేరు మీద ఎస్.ఆర్.ఓ తో సేల్ సర్టిఫికెట్‌ను నమోదు చేయడానికి సమ్మతి తెలిపియున్నారు.

8సి) ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, విశాఖపట్నం 08-06-2018 నాటి లేఖ ప్రకారం తనఖా పెట్టబడిన/ తాకట్టు పెట్టిన ఆస్తుల యొక్క ఒరిజినల్ ఆస్తి పత్రాలను బ్యాంకు సంరక్షణలో ఉంచాలని మరియు వారి సమ్మతి లేకుండా విడుదల చేయవద్దని బ్యాంకుకు సూచించారు.

8డి) 2018 ఎఫ్‌ఐఆర్ నెం.ఆర్‌సి 02(ఎ)లో సంబంధిత విచారణకు సంబంధించి ఒరిజినల్ టైటిల్ డీడ్‌లు సిబిఐ వద్ద ఉన్నాయి.

ఆస్తి యొక్క వివరములు

షెడ్యూలు బి,సి,డి యొక్క తనఖావుంచబడిన స్థిరాస్తి వివరములు మీలో ప్రతివాదులైన 4,5,6 అభ్యర్థులు డి.28-10-2010 నాడు బ్యాంకుకు న్యాయసమ్మతంగా తనఖావుంచబడిన ఉమ్మడి సెక్యూరిటీ 5 కెసిసి లోన్‌లకు సంబంధించిన ఆస్తి.

షెడ్యూలు బి : రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవిన్యూ మండలం, బాచారం గ్రామము మరియు గ్రామపంచాయతీలో వ్యవసాయ బీడు భూమి, సర్వే నెం.90 నందు 4వ ప్రతివాది అయిన పేర్ల శ్రీనివాసరావు, తండ్రి : పి.నాగభూషణం తనఖావుంచబడిన ఒరిజినల్ టైటిల్ డీడ్స్ అనగా రిజిష్టర్డ్ విక్రయదస్తావేజులు ఉమ్మడి సెక్యూరిటీ, వర్తించు వడ్డీ మరియు తదుపరి జమకూడు చార్జీలు కెసిసి లోన్ ప్రకారం వర్తించు 5 గ్రూపు కెసిసి లోన్ సౌకర్యములు అనగా 1) యస్. రామ సత్యనారాయణమూర్తి - రూ.200 లక్షలు, 2) డి. బాల నాగేశ్వరరావు [illegible]

[illegible]

షెడ్యూలు సి : [illegible]

షెడ్యూలు డి : [illegible] ... భూమికి సంబంధించిన యావదాస్తి. ఉత్తరం : సర్వే నెం.84 లోని భూమి భాగము, దక్షిణం : సర్వే నెం.86 లోని భూమి, తూర్పు : గౌరెల్లి గ్రామము రోడ్డుకు వెళ్ళు 40 అ॥ల వెడల్పు గల రోడ్డు, పడమర : సర్వే నెం.83 లోని భూమి. షెడ్యూలు ఆస్తి రంగారెడ్డి జిల్లా, తూర్పు రంగారెడ్డి సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లో డి.2-8-2010 నాటి రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం.4720/2010 ప్రకారము షెడ్యూలు ఆస్తి 6వ ప్రతివాది అయిన ఉటుకూరి సురేష్ రాజు, తండ్రి : వి. రామరాజుకు చెందినది.

(ఈ ప్రకటన వివరములు డి.13-04-2023 తేదీన నా స్వహస్తాలతో మరియు సీల్‌తో విశాఖపట్నం ట్రిబ్యునల్‌వారి సమక్షములో ధృవీకరించబడినవి)

సం/- జి.ఎస్.యస్.వి.యస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-2
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం.

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించ చాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

ఆర్టీసీ డిపో గ్యారేజ్ తనిఖీ



గ్యారేజ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): తాడేపల్లిగూడెం పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్‌ను జిల్లా అధికారి ఎ.వీరయ్య చౌదరి శుక్రవారం తనిఖీ చేశారు. ఆయా రికార్డులు పరిశీలించారు. గ్యారేజ్‌లో పలు సెక్షన్‌లను పరిశీలించి, అక్కడ జరుగుతున్న పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. బస్సు కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బస్సు కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధికారి ఎ.వీరయ్య చౌదరితో పాటుగా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.సూర్యనారాయణ తదితరులచే ప్రజలకు, సిబ్బందికి ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సూర్యనారాయణ మాట్లాడుతూ ఎండ వేడిమి అధికంగా ఉందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తరుచుగా మంచినీరు, మజ్జిగ, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు తీసుకోవాలని, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు.

రైతులకు అందుబాటులో గోనె సంచులు



బల్లిపాడులో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

అత్తిలి: రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా గోనెసంచులు అందుబాటులో ఉన్నాయని తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు చెప్పారు. అత్తిలి మండలం ఈడూరు, కొమ్మర, పాలూరు, వరిఘేడు, బల్లిపాడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కోసిన ధాన్యాన్ని తేమ శాతం పరీక్షించి, వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ఇన్‌చార్జ్‌లు రైతులకు అందుబాటులో ఉండి, ధాన్యం త్వరితగతిన మిల్లుకు తరలించే విధంగా సహకరించాలని చెప్పారు. ఆయన వెంట మండల వ్యవసాయశాఖ అధికారి టీకే రాజేష్, సివిల్ సప్లయిస్ డీటీ సుబ్రహ్మణ్యం ఉన్నారు.

కొబ్బరితోటలో కల్వర్టుకు మోక్షం



కొబ్బరితోటలో కల్వర్టు పనులను పరిశీలిస్తున్న నాయకులు

పెంటపాడు: గ్రామంలో ఎంతో కాలంనుండి మరుగునీటి సమస్యకు అడ్డుగా ఉన్న కల్వర్టు సమస్యకు మోక్షం కలగనుంది. ఈ సందర్భంగా గత రెండు రోజుల నుంచి పంచాయతీ 7 వార్డులోని కొబ్బరితోటలో రూ. 1.50 లక్షల పంచాయతీ సాధారణ నిధులతో జరుగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను శుక్రవారం గ్రామ ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు, వార్డు సభ్యులు బర్ల జయరాంబాబు తదితరులు పర్యవేక్షించి, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కోరారు. కాగా ఈ నిర్మాణం పట్ల అక్కడి వార్డుల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కాలంనుంచి పరిష్కారం కాని సమస్యకు సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మోక్షం కలిగించారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సామాజిక దురాచారాలను అరికట్టాలి

తాడేపల్లిగూడెం రూరల్: బాల్య వివాహాలు, మద్యపానం, జూదం, డ్రగ్స్ వంటి సామాజిక దురాచారాలను అరికట్టాలని నీలాద్రిపురం సర్పంచ్ రాజమహేంద్రవరపు లక్ష్మణరావు అన్నారు. జాతీయ సేవా పథకంలో భాగంగా శుక్రవారం మండలంలోని నీలాద్రిపురం పంచాయతీ పరిధి కృష్ణాపురం గ్రామంలో సామాజిక దురాచారాలు–అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు.

యువతకు 'ఉపాధి' కల్పించాలి

తాడేపల్లిగూడెం రూరల్: నిరుద్యోగ యువతకు ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కండెల్లి సోమరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని తాళ్ళపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మరపట్ల సుబ్బారావు, చనుబోయిన సుజాత, యడవల్లి వేణు, మరపట్ల పవిత్ర, గజ్జల నాగరాజు, చనుబోయిన దుర్గారావు, గొల్లపల్లి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మంచి పరిపాలనకు ఓటెయ్యాలి

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



ఆరుగొలనులో ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్రంలో మంచి పరిపాలన కావాలంటే వైఎస్సార్ సీపీకి ఓటెయ్యాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం సాయంత్రం తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనకు రాష్ట్ర ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఇంటింటికీ తిరుగుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమ లబ్ధిని వివరించారు. అలాగే ఏ కుటుంబానికి ఎంత మేర లబ్ధి కలిగిందో? వివరిస్తూ బ్రోచర్లను అందించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు వైఎస్సార్ ఆసరా సొమ్ము జమ కావడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం జీవీకేడీఎం లక్ష్మి, ఏపీఓ ఏవీవీ ఎస్‌వీ.ప్రసాద్, హౌసింగ్ ఏఈ వైవీ వెంకట్రావు, ఎలక్ట్రికల్ ఏఈ రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆర్.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాసచంద్రరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అడపా వెంకన్నబాబు, మండల సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్, నాయకులు ముద్రగడ లలితకుమారి, ఆరేపల్లి సుబ్బారావు, సబ్బితి బ్రహ్మయ్య, పోలిమోను శ్రీను, యాతం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అత్తిలి: వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడతాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. శుక్రవారం అత్తిలి వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తణుకు నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో మజ్జిక చలివేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. దాతలు ముందుకు వచ్చి మరిన్ని చలివేంద్రాలను నెలకొల్పాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్, మండలపార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, సర్పంచ్ గంటా విజేతనాగరాజు, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ ఛైర్మన్‌లు కూనపరెడ్డి జయరాజు, కందుల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల నాయకుల రంభ సూరిబాబు, కాకర్ల విశాలాక్షి, కాసగాని అబ్బులు, యడ్లపల్లి దుర్గారావు, ఆకుల చినబాబు, బుడితి సుజన్‌కుమార్, సబ్బితి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో..

తాడేపల్లిగూడెం (టీఓసీ): వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా ప్రపంచ ఆర్యవైశ్య మహిళా సభ సభ్యులతో తాడేపల్లిగూడెం అధ్యక్షురాలు పచ్చిపులుసు శారదా రాణి ఆధ్వర్యంలో శుక్రవారం సత్యవతి నగర్ చెట్టు రోడ్డులోని ఇస్కాన్ వద్ద, స్థానిక ఏలూరు రోడ్డులోని షిర్డి సాయిబాబా ఆలయం వద్ద, అనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ ఎండలు తగ్గే వరకు మజ్జిగ వితరణ చేస్తామని వివరించారు.

సంక్షేమమే లక్ష్యంగా పాలన

మంత్రి కారుమూరి



తణుకులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

తణుకు అర్బన్: అర్హులైన పేద, మధ్యతరగతి వర్గాలందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకులో 18, 19 వార్డులో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పార్టీ భేదాలు లేకుండా అర్హులైన వారందరికీ లబ్ధి అందిస్తున్నారని అన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా గడపలోకే సంక్షేమాన్ని అందించే విధానాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో సైతం తిరిగి జగనన్ననే ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని ముక్తకంఠంతో ప్రజానీకం చెబుతుండడం సంతోషంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలు అందించి ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారని అన్నారు.

దోచుకో దాచుకో అన్న చందంగా చంద్రబాబు

గతంలో చంద్రబాబు హయాంలో దోచుకో దాచుకో అనే రీతిలో పరిపాలన చేశారని జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను జలగల్లా పీల్చుకున్నారని ఎద్దేవా చేశారు. రైతాంగానికి పెద్దపీట వేస్తూ రైతుపక్షపాతిగా జగనన్న పాలన అందిస్తున్నారని అన్నారు. విద్య, వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తూ ఉచిత సేవలందిస్తున్నారని కితాబిచ్చారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా మంత్రి కారుమూరి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కేటీ సుధాకర్, తహసిల్దారు పీఎస్‌డీ ప్రసాద్, మునిసిపల్ డీఈఈ కొవ్వూరి ఈశ్వరరెడ్డి, విద్యుత్ శాఖ డీఈఈ సీహెచ్ రామకృష్ణ, హౌసింగ్ ఏఈ వెంకట్రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, స్థానిక నాయకులు బలిజేపల్లి రవిసోమశేఖర్, సప్పా బలరామకృష్ణ, కొమ్మోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సాక్షి, భీమవరం : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరుతూ భీమవరం డీఎన్నార్ కళాశాలలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సోమరాజు మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాల్సిన యువత మత్తు పదార్థాలకు బానిసైతే వారి జీవితాలను నాశనమవుతాయన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ఎన్‌సీసీ ఛీఫ్ ఎ.వీరయ్య మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగంపై కలిగే నష్టాలను వివరిస్తూ విద్యార్థులను చైతన్యం చేయడానికి ఎస్ఎఫ్ఐ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి వాసు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే నష్టాలను వివరిస్తూ పాఠశాల స్థాయి నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీ స్థాయి వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు.

విస్తృతంగా లయన్స్‌క్లబ్ సేవలు



లయన్ పదం కుమార్ గుప్తాను సన్మానిస్తున్న గట్టిం మాణిక్యాలరావు, లయన్స్‌క్లబ్ సభ్యులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): నిరుపేదలకు అండగా లయన్స్‌క్లబ్ సేవలను విస్తృతం చేస్తామని క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో కొండయ్య చెరువు వద్ద జరిగిన కార్యక్రమంలో శుక్రవారం 316జీ జిల్లా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పదం కుమార్ గుప్తాను సన్మానించారు. స్పిరిట్ క్లబ్ అధ్యక్షురాలు నూకల జయ భారతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రీజియన్ ఛైర్‌పర్సన్ మదన్ మోహన్ అగర్వాల్, జోన్ ఛైర్‌పర్సన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు, నూకల నాగ మల్లేశ్వరరావు, బత్తుల ప్రసాద్, సుంకర శ్రీనివాస్, ఎల్‌ఎస్‌వీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సచివాలయాలకు అంబేడ్కర్ చిత్రపటాల బహూకరణ



అంబేడ్కర్ చిత్రపటాల బహూకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

అత్తిలి: యువత అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు అన్నారు. అత్తిలి మండలం కంచుమర్రు జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో మండలంలోగల గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ సంస్థలకు అంబేడ్కర్ చిత్రపటాల బహూకరణ కార్యక్రమాన్ని శుక్రవారం తహసీల్దార్ రామాంజనేయులు, ఎంపీడీఓ వీవీవీఎస్ రామారావు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ప్రజా నాయకుడని, ఈరోజున రిజర్వేషన్లు అమలు అవుతున్నాయంటే ఆయన చేసిన కృషి అని కొనియాడారు. అంబేడ్కర్ చిత్రపటాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జై భీమ్ యూత్ సభ్యులను వారు అభినందించారు. కార్యక్రమంలో యూత్ నాయకులు తేలి శాంతి స్వరూప్, మండా సుధీర్, అబ్బాస్, నవీన్, చలపతి, రవి, వేణు, లాడెన్ పాల్గొన్నారు.

నారా లోకేష్ యాత్రకు ప్రజాదరణ లేదు



సమావేశంలో మాట్లాడుతున్న చీకటిమిల్లి మంగరాజు

తాడేపల్లిగూడెం (టీఓసీ): యువగళం పేరుతో నారా లోకేష్ చేస్తున్న యాత్రకు ప్రజాదరణ లేదని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు చీకటిమిల్లి మంగరాజు పేర్కొన్నారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో శుక్రవారం మాలమహానాడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. లోకేష్ యాత్రలో టీడీపీ నాయకులు, సెక్యూరిటీ సిబ్బందే తప్ప ప్రజలలో స్పందన లేదని తెలిపారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి, ప్రస్తుత సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలు చేసినప్పుడు రాష్ట్రంలో అనేక సమస్యలు ఉండేవని, ఇప్పుడు లేవన్నారు. అప్పట్లో పాదయాత్రలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. లోకేష్‌కు మాట్లాడడం కూడా సరిగా రాదని, దళితులు ఏమి పీకుతారు? అని మాట్లాడడాన్ని మంగరాజు ఖండించారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు కూడా దళితులలో ఎవరూ పుట్టాలని కోరుకుంటారు? అని అన్నారని ఈ విధానాలు సరికావన్నారు. టీడీపీ నాయకులు చింతమనేని, ఆదినారాయణ రెడ్డి కూడా దళితులక వ్యతిరేకంగా మాట్లాడారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలలో టీడీపీని మళ్లీ ఓడించడానికి దళితులు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో ఎస్.రాజు, కె.వెంకటేశ్వరరావు, నాగరాజు, సందీప్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మన్ కీ బాత్ పోస్టర్ ఆవిష్కరణ



మన్ కీ బాత్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ ఆదివారం నిర్వహించనున్న మన్ కీ బాత్ 100వ కార్యాక్రమంలో ప్రజలు పాల్గొనాలని మన్ కీ బాత్ జిల్లా అధ్యక్షులు నరిశే సోమేశ్వరరావు కోరారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో సోమేశ్వరరావు మాట్లాడుతూ మన్ కీ బాత్ ద్వారా దేశంలో అన్ని ప్రాంతాల్లో ఉన్న ప్రజలు కష్ట నష్టాలు తెలుసుకొని వారికి సహాయం చేస్తారని, చేతి వృత్తిదారులకు బ్యాంక్ రుణాలు మంజూరు చేయడం తదితర అంశాలు ఉంటాయని వెల్లడించారు. ఈ సందర్భంగా మన్ కీ బాత్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తుమరాడ చిన్న, అసెంబ్లీ కన్వీనర్ రామగాని సత్యనారాయణ, ఓబీసీ పట్టణ అధ్యక్షులు భీమినేటి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి నరసింహమూర్తి, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలి

తణుకు టౌన్: ప్రతి ఒక్కరూ చదువు కోవడం ద్వారానే అంబేడ్కర్ ఆశయాలను సాధించవచ్చని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజు చెప్పారు. శుక్రవారం తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలో మండల స్థాయి మాల మహానాడు యువజన విభాగం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని కోరారు. తణుకు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడుగా పీతల తేజ, మండల విభాగం అధ్యక్షుడిగా మేడపాటి తేజ, ఉపాధ్యక్షుడిగా మెంటే సూర్య, గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తాడిపర్తి ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కొల్లి జాన్‌బాబు,లను నియమించి నియామక పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నేతల సువర్ణరాజు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నన్నేటి నాగరాజు, నాయకులు బర్రే మహేష్, పాట్ల రమేష్, మురాల రాజు తదితరులు పాల్గొన్నారు.

రాచర్లలో జాతీయ కుటుంబ సర్వే



రాచర్ల సర్వే నిర్వహిస్తున్న బృంద సభ్యులు

పెంటపాడు: మండలంలోని రాచర్ల గ్రామంలో ఢిల్లీకి చెందిన సిగ్మా రీసెర్చ్ కన్సల్‌టెన్స్ ఏజెన్సీ సభ్యుల బృందం శుక్రవారం పర్యటించింది. ఈ సందర్భంగా కుటుంబ బద్రత సర్వే నిర్వహించి ప్రజల వద్ద నుంచి పలు విషయాలు సేకరించి నమోదు చేసుకున్నారు. సుమారు 200 ఇళ్లలో సర్వే చేసి మ్యాపింగ్ చేశారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సర్వే ప్రతీ 5 ఏళ్లకు ఒకసారి నిర్వహిస్తారని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎస్వీ రమణ, పూజితలు తెలిపారు. సర్పంచ్ వాకా వెంకట దుర్గా భవాని, ముదునూరు ప్రాథమిక వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

దోమల వ్యాప్తిని అరికట్టాలి



పెంటపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



తాడేపల్లిగూడంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెంటపాడు: దోమల నియంత్రణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, వాటి నియంత్రణకు అందరూ కృషి చేయాలని గూడెం మలేరియా సబ్‌యూనిట్ అధికారి వైవీ లక్ష్మణరావు పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం పలు గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. ఆరోగ్యంపై గృహిణులకు అవగాహన కల్పించారు. పెంటపాడులోని కునాకరపేట, దర్శిపర్రులోని బిళ్లగుంట, బోడపాడు గ్రామాలలో ఫీవర్ సర్వే చేశారు. ప్రజలు మలేరియా వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

తాడేపల్లిగూడెంలో..

తాడేపల్లిగూడెం (టీఓసీ): పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి గృహం వద్ద వారంలో ఒక రోజు పొడి వాతావరణం పాటిద్దామని మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవీ లక్ష్మణరావు పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ యాగర్లపల్లి పరిధిలో 21, 22, 23 వార్డులలో శుక్రవారం డ్రై డే–ఫ్రైడే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శులు, సహాయకులు, సరస్వతి, ప్రసాద్‌బాబు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

బాలస్వామి సేవలు అభినందనీయం



కమిషనర్ బాలస్వామిని సత్కరిస్తున్న కొట్టు విశాల్

తాడేపల్లిగూడెం అర్బన్ : తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్‌గా బి.బాలస్వామి అందించిన సేవలు ఆదర్శనీయమని వైఎస్సార్ సీపీ యువనేత కొట్టు విశాల్ కొనియాడారు. రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి వైస్ చైర్మన్‌గా పదోన్నతి పొందిన బి.బాలస్వామికి శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలస్వామి విధులను సేవా దృక్పదంతో అందించారన్నారు. రూడా వైస్ చైర్మన్ బాలస్వామి మాట్లాడతూ విధి నిర్వహణలో కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పట్టణ ప్రజలు తనకు అందించిన సహకారంతోనే ముందుకు సాగామన్నారు. ఈ సందర్భంగా బాలస్వామిని గజమాలతో కొట్టు విశాల్ సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎంఈ మురళీకృష్ణ, ఆర్ఓ టి.రవికుమార్, నాయకులు కర్రి భాస్కరరావు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి కమిషనర్‌గా ఎంఈ మురళీకృష్ణ

పదోన్నతిపై బాలస్వామి రాజమహేంద్రవరానికి బదిలీ అయిన కారణంగా నూతన కమిషనర్ వచ్చే వరకు మున్సిపల్ ఎంఈ మురళీకృష్ణ ఇన్‌చార్జి కమిషనర్‌గా విధులు నిర్వర్తించనున్నారు.

రైతు భరోసా నమోదు ప్రారంభం

అత్తిలి: అర్హత ఉండి రైతు భరోసా పడని రైతులు ఉంటే ఈ నెల 30వతేదీ లోపుగా సమీప రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి టీకే రాజేష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పొలం ఉండి రైతు భరోసా పడక పోయినా, కొత్తగా పొలం కొని, పాస్‌బుక్ తీసుకున్నవారు రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకుంటే వారికి రైతు భరోసా అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.